## బంగారుచెలకలో ఎరువుల తరలింపుపై విచారణ
### 'నమస్తే' కథనానికి స్పందన

విచారణ చేస్తున్న వ్యవసాయ అధికారి రాకేశ్

లక్ష్మీదేవిపల్లి, జూలై 2: గత నెల 30వ తేదీన నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు' అనే శీర్షికకు జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కొత్తగూడెం ఆదేశాల మేరకు మండలంలోని బంగారుచెలక ప్రాంతంలో ఏవో రాకేష్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎరువుల స్టాక్, బిల్ జనరేట్ చేయకుండా ఇవ్వడం లేదని గుర్తించారు. డీవో నంబర్ వచ్చి, పీవోఎస్ మెషిన్‌లో ఎంటర్ చేసిన తర్వాత మాత్రమే రైతులు అత్యవసర పరిస్థితి దృష్ట్యా లారీ నుంచి నేరుగా వారు తెచ్చుకున్న ట్రాక్టర్‌కు రైతులే బిల్ పీవోఎస్ మిషన్‌లో జనరేట్ చేసి ఇచ్చారని పలువురు రైతులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ విషయంలో నిబంధనలు ఏవీ అతిక్రమించలేదని, ఎక్కడైనా ఎవరైనా అధీకృత ఎరువుల వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జూలై 2: భద్రాద్రి దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణం జరిపారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకా లం, నిత్య హోమా లు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం జరిపి, తమలపాకులతో, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం నిర్వహించిచారు. కల్యాణంలో పాల్గొన్న 34జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

### భద్రాద్రి రామయ్యకు బంగారు లాకెట్ వితరణ

భద్రాచలం, జూలై 2: భద్రాచలం సీతారామచంద్రస్వామికి సిద్దిపేట జిల్లా చందలపద్రుకు చెందిన చిటుకుల రంగారెడ్డి, లక్ష్మి దంపతులు రూ. 1.90లక్షల విలువైన బంగారు లాకెట్‌ను ఆలయ రమాదేవికు మంగళవారం అందజేశారు. తొలుత వారు రామయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు అమరవాది విజయరాఘవన్, వేద పండితులు సన్యాసి శర్మ, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### రామాలయానికి కూలర్, వాటర్ డిస్పెన్సర్ అందజేత

భద్రాచలం, జూలై 2: భద్రాద్రి రామయ్యకు ఏపీలోని బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కల్లకూరుకు చెందిన గుప్త దాత రూ. 25వేల విలువైన కూలర్, వాటర్ డిస్పెన్సర్‌ను మంగళవారం దేవస్థానం ఈవో రమాదేవికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు అమరవాది విజయ రాఘవన్, ఈఈ రవీందర్ రాజు, వేద పండితులు సన్యాసి శర్మ, ఎస్టీజీ కృష్ణమాచార్యులు, ఆలయ ఉప ప్రధానార్చకులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, సీసీ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

### బీమా చెక్కు అందజేత

బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా

మణుగూరు టౌన్, జూలై 2: మండలంలోని తొగ్గూడెం గ్రామానికి చెందిన సోడె వెంకన్న ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును భార్య సోడె సత్యమ్మకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మంగళవారం అందజేసి మాట్లాడారు. బీఆర్ఎస్‌ను నమ్ముకున్న కార్యకర్తలను వారి కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు.అనంతరం మణుగూరు పట్టణంలోని గాదె నర్సింహారావు, ముక్కెర రామస్వామి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వట్టం రాంబాబు, కుంట లక్ష్మణ్, కుర్రి నాగేశ్వర రావు, జావీద్‌పాషా, ముద్దంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

దుమ్ముగూడెం, జూలై 2: భద్రాచలంలోని నడికుడి మహంకాళి అమ్మవారి ఆలయ ఆవరణంలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఉదయం నిర్వహించనున్న బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశంలో ఎండీ జానీపాషా, కొత్తూరు సీతారామారావు, నోముల రామిరెడ్డి, దామెర్ల శ్రీనివాసరావు, అల్లాడి వెంకట్, రేగుబల్లి మాజీ ఉప సర్పంచ్ జెట్టి రామ కృష్ణ, కుమ్మరికుంట్ల సూర్య, బయని వంశీ, అశోక్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

PASSPORT LOST
I, GURRAM VENKATESWARLU, S/o.Gurram Nagaiah, R/o. H.No. 3-1-43/2, Old Paloncha, Paloncha Town and Mandal, Bhadradri Kothagudem Dist, I have lost my original passport (No: B2578812) while I, coming to Xerox center for xerox copying near NTR Statue, Paloncha Town.Those who found it please inform to below Number.
Cell:9948619070

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# 'రైతు భరోసా' ప్రతీ రైతుకు వర్తింపజేయాలి

మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి

దుమ్ముగూడెం, జూలై 2: రైతుభరోసా పథకాన్ని ప్రభుత్వం ప్రతీ రైతుకు వర్తింపజేయాలని పీఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. దుమ్ముగూడెంలోని సొసైటీ కార్యాలయంలో మంగళవారం మహాజన సభ సమావేశంలో నిర్వహించారు. సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ... పది ఎకరాలలోపు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. రైతు భరోసాతో కౌలు రైతులకు నష్టం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులకు రైతు భరోసా వంటి పెట్టుబడి సాయం అందడం లేదని, కొందరు రైతులు అభిప్రాయం వ్యక్తం చేయగా వారి సూచనలు, సలహాలు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని ఏడీఏ సుధాకర్‌రావు అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సూర్యచంద్రరావు, ఆకుల లక్ష్మీపతిరావు, కాలవ పూర్ణయ్య, పిచోడి వెంకటేష్, పాయం చలపతి, బొల్లి చినవెంకట్రావ్, కొమరం భద్రమ్మ, ఉబ్బా భద్రయ్య, అన్నెం శ్రీనివాసరెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ సుజాత, సంఘ సెక్రటరీ హిమబిందు, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### రైతు భరోసాపై సమావేశం

చర్ల, జూలై 2: రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు మంగళవారం చర్లలో జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు భరోసాపై విధివిధానాలను రైతులకు వివరించారు. అనంతరం రైతుల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చర్ల సహకార సంఘ అధ్యక్షుడు పరుచూరి రవికుమార్, డైరెక్టర్లు, రైతులు, సంఘ కార్యదర్శి ఎస్‌డీ అజీజ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దమ్మపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, జూలై 2: వర్షాలు పడుతున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచించారు. దమ్మపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోమల నివారణ కోసం మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నీటి పారుదల శాఖ ఈఈ కోటగిరి సురేశ్‌కుమార్, ఎంపీడీవో రవీంద్రరెడ్డి, తహసీల్దార్ నరేశ్ పాల్గొన్నారు.

### టేకులపల్లిలో..

టేకులపల్లి, జూలై 2: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ కందుల దినేష్ అన్నారు. మంగళవారం సులానగర్ పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి దినేష్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో పరిశుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవ, సిబ్బంది చంద్రకళ, పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వామినాథన్ సిఫార్స్‌లు అమలు చేయాలి

అశ్వారావుపేట, జూలై 2: వ్యవసాయ రంగాభివృద్ధి, రైతు సంక్షేమం దృష్ట్యా స్వామినాథన్ కమిటీ ప్రతిపాదించిన సిఫార్స్‌లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై మంగళవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తగరం జగన్నాధం, సత్యనారాయణ, కలపాల భద్రం, వెంకటేశ్వరరావు, రాముడు పాల్గొన్నారు.

### పోడుపేరుతో అడవులను నరికితే కఠిన చర్యలు

చంద్రుగొండ, జూలై 2 : పోడు పేరుతో కొత్తగా మళ్లీ అడవుల్ని నరికితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో యూ కొటేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం పోకలగూడెం బీట్ పరిధిలోని దివంగత రేంజర్ చలమల శ్రీనివాసరావు స్మృతి వనంలో మొక్కలు నాటి ప్లాంటేషన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో మాట్లాడుతూ అడవుల సంరక్షణ సామాజిక బాధ్యత, భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో రేంజర్ ఎల్లయ్య, సెక్షన్ అధికారి శివ, ఎఫ్‌బీవో నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు

ఇల్లెందు, జూలై 2: జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురికి రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. మండలంలోని ధనియాలపాడు, మిట్టపల్లి, రేపల్లెవాడకు చెందిన ముగ్గురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 కింద పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే కనకయ్యను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

### అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

మణుగూరు టౌన్, జూలై 2: నియోకవర్గంలో అధికారులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేస్తూ, వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను తిప్పుకోకుండా నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజాభవన్‌లో ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఖాళీ గా ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, అన్ని మండలాల రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

### పంచాయతీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

అశ్వారావుపేట, జూలై 2: ప్రతి గ్రామ పంచాయతీలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావొద్దని చెప్పారు. గాండ్లగూడెం పంచాయతీ కార్యదర్శి సాగర్ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నాడని, పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఇందుకు గాను 8309059459 నెంబర్లో సంప్రదించి సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచుతూ జీవో విడుదలైందని, రూ.30.75 కోట్ల నిధులు కూడా మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ పీ కృష్ణ ప్రసాద్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

### వందశాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

కొత్తగూడెం అర్బన్, జూలై 2: ఏజెన్సీ ప్రాంతంలో ట్రైబల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) తీర్మానం చేసి వందశాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులు మంగళవారం గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ నర్సింగ్‌రెడ్డిని కలిసి మెమోరాండం అందజేశారు. జనరల్ డీఎస్సీ 2024 నోటిఫికేషన్‌తో ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నందున, ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ దయానందస్వామి, ప్రకాష్ రాథోడ్, జాదవ్ సోమేష్, నాయకులు ఇర్పా ప్రకాష్ దొర, భూక్యా కుమార్ పాల్గొన్నారు.

### ఫిట్టింగ్ యాక్టివిటీ పనులు పూర్తి చేయాలి

పాల్వంచ, జూలై 2: వన మహోత్సవం ప్రారంభమయ్యే నాటికి అన్ని పంచాయతీల్లో మొక్కలు వేయడానికి ఫిట్టింగ్ (మొక్కలు వేయడానికి గుంతలు తీయడం) యాక్టివిటీ పూర్తి చేయాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక తోగ్గూడెం ప్లాంటేషన్ కోసం ఫిట్టింగ్, జగన్నాథపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్లాంటేషన్ కోసం స్థలాన్ని చదును చేసే పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పంచాయతీలో ఎక్కడెక్కడ మొక్కలు వేయాల్సి ఉన్నదో స్థలాలను గుర్తించి మొక్కలు వేయడానికి గుంతలు తీయించాలని సూచించారు. ఆయన వెంట పెద్దమ్మతల్లి ఆలయ ఈవో రజినీకుమారి, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు సాయిరాం, రవి, క్షేత్ర సాంకేతిక సహాయకులు శ్రీను, శంకర్, లక్ష్మి పాల్గొన్నారు.

# ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు హతం

**సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్**
**ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, సామగ్రి స్వాధీనం**

కొత్తగూడెం క్రైం, జూలై 2 : మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఘటన సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్ ఇలాకాలోని కోహక్‌మేట అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు పోలీస్ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా రిజర్వు గార్డు(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్), బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), ఇండో-టిబెటన్ బార్డర్ పోలీస్ బలగాలు సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు జరిపారు. సుమారు 1,400 మంది జవాన్లు ఆపరేషన్లో పాల్గొనగా.. వారి ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గం గుండా పారిపోయారు. ఇరువర్గాల మధ్య సుమారు గంటన్నరకు పైగానే కాల్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 11 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతోపాటు భారీగా ఆయుధాలు, వస్తు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

# సీతారామ ప్రాజెక్ట్ పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలి

కెనాల్‌ను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

జూలూరుపాడు, జూలై 2: సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నిర్మాణాన్ని పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వినోభానగర్ సమీపంలోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నిర్మాణ పనులను అఖిలపక్ష రైతు సంఘం నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీటిని అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిన డిజైన్‌ను మార్చి ఉమ్మడి జిల్లాలోని మంత్రుల ప్రయోజనం కోసం వారి ప్రాంతాలకు నీటిని తరలించేందుకు డిజైన్‌ను మార్చారని ఆరోపించారు. పాత డిజైన్ ప్రకారమే కెనాల్ నిర్మాణాన్ని పూర్తిచేసి, అన్ని ప్రాంతాలకు నీటిని అందించేదాకా అఖిలపక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపూరి బ్రహ్మం, ఏదులాపురం గోపాలరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకన్న, దేవరకొండ శంకర్, బానోత్ ధర్మ, గుండిపిన్ని వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా తదితరులు ఉన్నారు.

# సింగరేణి పరిరక్షణకు ముందుకు రావాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేతలు

కొత్తగూడెం సింగరేణి, జూలై 2: కేంద్రం బొగ్గు గనులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నదని, సింగరేణి పరిరక్షణకు కార్మిక సంఘాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు. మంగళవారం స్థానిక శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన చట్టం వల్ల సింగరేణి సంస్థ సర్వే చేసిన బ్లాక్‌లను బహిరంగ వేలంలో దక్కించుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే కార్మిక సంఘాలతో పాటు అన్ని పార్టీలు కలిసి రావాలని కోరారు. సమావేశంలో వంగా వెంకట్, గనిగల వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, రమణమూర్తి, జక్కుల గట్టయ్య, రాములు, కిష్టఫర్, హుమాయున్, నాగేశ్వరరావు, సందెబోయిన శ్రీనివాస్, సావటి స్వామి, ఉర్సు శివదర్శన్, బండారి మల్లయ్య, అనీల్, సురేందర్, బొట్ల లక్ష్మణ్, వసంత మూర్తి పాల్గొన్నారు.

### వైద్య సిబ్బందికి మూమెంట్ ఆర్డర్లు అందజేత

కొత్తగూడెం టౌన్, జూలై 2: ఏఎన్ఎంలుగా విధులు నిర్వహించి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్ పొందిన ఐదుగురు వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ మంగళవారం మూమెంట్ ఆర్డర్లు ఇచ్చారు. జిల్లాలోని అశ్వారావుపేట, పినపాక, మణుగూరు, చంద్రుగొండ, రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారి నియామకానికి ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., అందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ముందంజలో ఉంచాలని కోరారు. ఏవో టి.మోహన్, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొహినుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ కుమారస్వామి, ధనుజ, సిబ్బంది పాల్గొన్నారు.

### యువకులకు హెవీ మోటార్ డ్రైవింగ్ శిక్షణ
### ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, జూలై 2: ఉపరితల గనుల ప్రాంతాల యువకులకు, భూ నిర్వాసితులకు, ఉద్యోగుల మాజీ పిల్లలకు హెవీ మోటార్ డ్రైవింగ్ శిక్షణను ఇస్తున్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై 18-35 సంవత్సరాల వయసు కలిగివుండాలన్నారు. హెవీ గూడ్స్ వెహికిల్ లైసెన్సులో 3 సంవత్సరాల అనుభవం కలిగివుండాలన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లెందు ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో సంబంధిత విద్యార్హతలు, కుల ధృవీకరణ పత్రం, వయసు నిర్ధారణ పత్రం, చిరునామా, హెవీ మోటార్ లైసెన్స్ జీరాక్స్ కాపీలను ఈ నెల 10వరకు అందజేయాలన్నారు.

### లిఫ్ట్ కోసం ఆపి.. దారి దోపిడీ

లక్ష్మీదేవిపల్లి, జూలై 2: రాత్రి సమయంలో నడిరోడ్డుపై సాయం కోసం ఎవరైనా లిఫ్ట్ అడిగితే మానవత్వంతో అయ్యో పాపం అని ఆలోచించి ఎవరైనా సాయం చేస్తారు.. అలా సాయం చేద్దామని అనుకున్నే వ్యక్తి కళ్లలో కారం కొట్టి నగదు, సెల్‌ఫోన్‌తో పారిపోయిన ఘటన మండలంలో చేసుకున్నది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లికి చెందిన తిరుపతి సోమవారం అర్ధరాత్రి టేకులపల్లి నుంచి కారులో కొత్తగూడెం వస్తున్నాడు. అనిశెట్టిపల్లి లోతువాగు మధ్యలో ఉన్న అటవీ ప్రాంతం వద్ద రోడ్డుపై ఓ వ్యక్తి లిఫ్ట్ కోసం కారు ఆపాడు. అర్ధరాత్రి కావడంతో అయ్యో పాపం అనుకుని వెంటనే కారు ఆపాడు. లిఫ్టు ఇస్తుండగా వెనుక నుంచి వచ్చిన నలుగురు కళ్లలో కారం కొట్టి రూ.15 వేలు నగదు, ఒక సెల్‌ఫోన్, కారు తాళాలు తీసుకొని పారిపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారకులైన బాధ్యులను శిక్షించాలి

కొత్తగూడెం క్రైం, జూలై 2: వేధింపులు తాళలేక దళిత పోలీస్ అధికారి ఆత్మహత్యాయత్నానికి కారకులైన బాధ్యులను శిక్షించాలంటూ దళిత సంఘాల నాయకులు మంగళవారం ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజుని కలిసి వినతిపత్రం అందించారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. మద్దెల శివకుమార్‌చ, పీక కృష్ణ, పూల రవీందర్, మంద హనుమంతు, కనుకుంట్ల శ్రీనివాస్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

### ప్రతి ఆశా కార్యకర్త 50 గృహాలు సందర్శించాలి

అశ్వారావుపేట రూరల్, జూలై 2: గ్రామాల్లోని ప్రతి ఆశా కార్యకర్త ఆ గ్రామంలో 50గృహలను సందర్శించి జ్వర కేసులు నమోదు చేసుకుని సమాచారం అందించాలని వినాయకపురం పీహెచ్‌సీ వైద్యుడు రాందాసు నాయక్ అన్నారు. మంగళవారం వినాయకపురం పీహెచ్‌సీలో ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాసు నాయక్ మాట్లాడుతూ వర్షకాలం సీజన్ ప్రారంభమైనందున ఆశాలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, నిల్వనీరు లేకుండా చూడలన్నారు. కార్యక్రమంలోఎస్‌వోయూ వెంకటేశ్వరావు, సీహెచ్‌వో జయశ్రీ, పీహెచ్‌ఎన్ వెంకటలక్ష్మి, హెచ్‌ఈ విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు

### అన్నపురెడ్డిపల్లిలో ఆశ డే

అన్నపురెడ్డిపల్లి, జూలై 2: మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రియాంక మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### మునగ సాగుతో మంచి లాభాలు

అన్నపురెడ్డిపల్లి, జూలై 2: రైతులు మునగ సాగు చేసి మంచి లాభాలు పొందవచ్చని ఏవో అనూష అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతులకు మునగ సాగుకు ఉపాధి హామీ పథకం ద్వారా పెంపకం ఖర్చులను అందించడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకం, ఉపాధిహామీ పథకం పుస్తకం, ఆధార్‌కార్డులను కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఏఈవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని ఆమె సూచించారు.

### మధ్యాహ్న భోజన ప్లేట్లు అందజేత

దమ్మపేట, జూలై 2: అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ముష్టిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజన ప్లేట్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దూపకుంట్ల దుర్గారావు అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్ దారా మల్లికార్జునరావు, అత్యం వెంకటేశ్వరరావు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### డ్రైవర్‌కు పోలీసు ఆర్థికసాయం

భద్రాచలం, జూలై 2: పట్టణంలోని ఏఎంసీ కాలనీకి చెందిన సాయికిరణ్ (ట్రాలీ డ్రైవర్) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీస్ ప్రసాద్ సాయికిరణ్ కుటుంబానికి మంగళవారం రూ. 6వేలు, 25కేజీల బియ్యం అందజేశారు.

### సాయిబాబా ఆలయానికి రూ.లక్ష వితరణ

భద్రాచలం, జూలై 2: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లోని సాయిబాబా ఆలయానికి మంగళవారం దుమ్ముగూడెం విద్యుత్ కర్మాగారంలో పనిచేస్తున్న కొణికి వెంకట మురళీమోహన్, పరమేశ్వరి దంపతులు రూ.1,01,116లు విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి సతీశ్, కుంచాల రమేశ్ శాలువాతో సత్కరించి, సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు.

### విద్యుత్ కోత సమస్యతో పీవీ కాలనీ

మణుగూరు టౌన్, జూలై 22: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో తరచూ కరెంట్ కట్ చేయడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏరియా టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. లో ఓల్టేజి సమస్యలను ఎదుర్కొన్న కార్మికులు ప్రస్తుత వానకాలంలో విద్యుత్ కోత సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికుల అవసరాలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రాత్రి వేళ సబ్ స్టేషన్లలో ఎలక్ట్రీషియన్‌ను సూపర్‌వైజర్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్ కేటాయించాలన్నారు.

### నా ఎన్‌వోసీ నాకు ఇవ్వండి

చుంచుపల్లి, జూలై 2: నేనిచ్చిన ఎన్‌వోసీ నాకు తిరిగి ఇచ్చేయండి.. తెలియక ఇచ్చాను.. నా ఉద్యోగం పోతుంది.. నా పొట్టమీద కొట్టకండి అంటూ ఓ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఓ ప్రైవేట్ యాజమాన్యాన్ని వేడుకున్నాడు. మండల పరిధిలో ఓ ప్రైవేట్ పాఠశాల ఏర్పాటుకు సంబంధిత ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్‌వోసీ (పాఠశాల ఏర్పాటుకు ఎటువంటి అభ్యంతరం లేదు) అని తీసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం సంబంధిత ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్‌వోసీ తీసుకున్నారు. ఎన్‌వోసీ ఇచ్చిన ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం నేను ఇచ్చిన ఎన్‌వోసీని నాకు ఇచ్చేయండి అంటూ సోమవారం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. నాకు తెలియక ఇచ్చానని ఆ హెచ్‌ఎం చెప్పడం విశేషం.

### విశ్వనాథానికి సీపీఎం నాయకుల నివాళి

ఇల్లెందు రూరల్, జూలై 2: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు ఎల్ విశ్వనాథం మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు ఇల్లెందు మండలంలోని 21 ఫిట్ ఏరియాలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో సీపీఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, శ్రీనివాస్, అబ్దుల్ నభి, ఆలేటికిరణ్, కుమార్, కృష్ణ, మోహన్ రావు, సుల్తానా, సంధ్య, శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, కాంత, మమత ఉన్నారు.